మిర్చి రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి


మల్లేశం

చాదర్‌ఘాట్: మిర్చి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి తెచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని హైదరాబాద్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఈ.మల్లేశం అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిర్చి ఘాటు, మరోపక్క ఎండలు నేపథ్యంలో రైతులు, హమాలీలు, చాట్ కార్మికులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మిర్చి ఘాటు తట్టుకోలేక చాలా మంది కార్మికులు, హమాలీలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య దృష్టిలో పెట్టుకొని వ్యాపారులతో సమన్వయం చేసుకొని ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

ముగిసిన మల్లన్నస్వామి జాతర


బోనాలు సమర్పించేందుకు వస్తున్న భక్తులు

సైదాబాద్: పుట్టమన్నుతో స్వయంభుగా వెలిసిన కరణ్‌బాగ్ మల్లన్నస్వామి జాతర వేడకలు ఘనంగా ముగిసాయి. మూడ్రోజుల పాటు సాగిన ఉత్సవాల్లో చివరి రోజైన సోమవారం మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో కొలువుదీరిన రేణుకా ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, మహంకాళీ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. జాతర ముగింపు సందర్భంగా ఆలయం తరుపున ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, కొత్త గాజులు అందజేశారు. కరణ్‌బాగ్ మల్లన్నస్వామి కల్యాణ వేడుకలు, జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి వీఎస్‌వీ సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ముగింపు వేడుకల్లో ఆలయ మాజీ ధర్మకర్తలు మడిగెల లక్ష్మారెడ్డి, కౌశిక కృష్ణ, ఆలయ ప్రతినిధి త్రిమూర్తులు పాల్గొన్నారు.

నాగోలులో ముగ్గుల పోటీలు



నాగోలు: ముగ్గుల పోటీలు తెలుగు సంప్రదాయానికి నిదర్శనమని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నాగోలు ఇన్‌స్పెక్టర్ సూర్యనాయక్ అన్నారు. తెలంగాణ అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు డప్పు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నాగోల్ గ్రామంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఇరువురు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ అంటేనే మనకి గుర్తుకు వచ్చేది హరిదాసులు,గొబ్బెమ్మలు రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు అని, సంక్రాంతి రోజు ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, డప్పు రాజు, డప్పు వినోద్, నర్సింగ్ పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

- విజయంకోసం కృషి చేయాలి
- జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

మహేశ్వరం: ఆటల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, ఓటమి చెందామని కుంగిపోకుండా.. విజయం కోసం కృషి చేయాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. మండల పరిధి పెండ్యాల గ్రామంలో నవభారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మదిలపురం ప్రేమలమ్మ, జైత్వారం నారాయణరెడ్డిల జ్ఞాపకార్థంగా వారి కుమారులు జగత్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీలు.. సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు అనితారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. గ్రామంలో 25 సంవత్సరాలుగా క్లబ్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి, క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో సుమారు 60 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో మన్సాన్‌పల్లి ఎంఆర్ఆర్ వర్సెస్ రామచంద్రగూడ జట్ల మధ్య జరిగిన పోటీలో విన్నర్‌గా మన్సాన్‌పల్లి ఎంఆర్ఆర్, రన్నర్‌గా రామచంద్రగూడ టీంలు నిలిచాయి. టక్కఫర్ పోటీలో విన్నర్‌గా ఎన్టీఆర్‌తండా, రన్నర్‌గా పెండ్యాగ్రామం నిలిచింది. కబడ్డీ విజేతకు మొదటి బహుమతిగా రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేల నగదుతో జ్ఞాపిక ప్రదానం చేశారు. మూడు, నాలుగో స్థానంలో నిలిచిన జట్లు నగదు బహుమతులు అందుకున్నాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, బాల్‌రాజ్, అంజయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.


ఆండాళ్ నిలయంలో..

ధనుర్మాస ముగింపు సందర్భంగా ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని వివిధ ఆలయాల్లో గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. వనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీగణపతి దేవస్థానం, చింతలకుంట జనప్రియహోమ్స్, చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలోని కోదండ రామాలయం, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయం, మూసారంబాగ్ ఆండాళ్ నిలయం, దయానంద్‌నగర్ పల్టాన్ శ్రీహరిహర క్షేత్రం, మైసమ్మ దేవస్థానంలో నిర్వహించిన గోదా రంగనాథుల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు బారులుతీరారు. –ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం

కమనీయం.. గోదా కల్యాణం


భక్తులకు కంకణధారణ చేస్తున్న అర్చకులు


జనప్రియహోమ్స్‌లో కల్యాణంలో పాల్గొన్న భక్తులు


గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు


మూసారంబాగ్ ఆండాళ్ నిలయంలో..


కళాకారుల నృత్య ప్రదర్శన


పుర వీధుల్లో స్వామిని ఊరేగిస్తున్న భక్తులు


వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..


గోదా కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

బడంగ్‌పేట్: సింగపూర్ టౌన్‌షిప్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం క్రిసాలిస్ చార్మ్ పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ లక్ష్మణ్ గణేశ్, ప్రఖ్యాత కేరీర్ కౌన్సిలర్ సుధీర్ సాండ్రా, నేపథ్యగాయని సమీరా భరద్వాజ్, విద్యాసంస్థల చైర్మన్ మల్కా కొమురయ్య, సూర్య చంద్రకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రామస్తుతి ప్రార్థనతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక పదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గగన్‌దీప్ ధిల్లాన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




నీరాటోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

గోదాదేవికి నీరాటోత్సవం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ అష్టలక్ష్మి దేవాయలంలో ధనుర్మాసం పురస్కరించుకుని ఆలయంలో సోమవారం దేవాలయ ప్రధాన అర్చకులు మరిగంటి లక్ష్మీ నారాయణచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరవైగళ్ పాశురము శ్రీ కృష్ణ భగవానికి గోదాదేవికి నీరాటోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమా సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గంప జగన్, మాజీ చైర్మన్ బంధం దామోదర్ గుప్తా, మేడం సుధాకర్‌గుప్తా, వైస్ చైర్మన్ నాగమల్లు శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

నియామకం


తులసి శ్రీనివాస్

చైతన్యపురి: గడ్డిఅన్నారం ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా తులసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మార్గం శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాసబాబు నియమితులయ్యారు. అసోసియేషన్ 45వ వార్షికోత్సవంలో సలహాదారులు ఎస్‌వి కృష్ణప్రసాద్, చక్రధర్‌రావు నూతన కమిటీని ప్రకటించారు. వీరితో పాటు ఇద్దరిని సలహాదారులుగా, 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ప్రకటించారు.

నిత్యావసరాల పంపిణీ

నాగోలు: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కొత్తపేట డివిజన్‌లోని మారుతీ హైట్స్ అపార్ట్‌మెంట్ సభ్యులు, మల్లికార్జున ఓల్డేజ్ హోమ్‌లో దుస్తులు, బియ్యం, పప్పు, నూనె తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానకుమార్, వెంకటేశం, కల్పన, పద్మావతి పాల్గొన్నారు.

సన్మానం

నాగోలు: బీజేపీ నాగోలు డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పంగా శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పాల్వాయి సంజీవరెడ్డిని సోమవారం బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, మల్లేష్, కేసిరెడ్డి పద్మారెడ్డి, లయ, చంద్రశేఖర్‌గుప్తా, పంగా శ్యామ్‌కుమార్, యాదగిరి, నర్సింగ్ పాల్గొన్నారు.

మందా జగన్నాథంకు నివాళి



లింగోజిగూడ: అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీ మందా జగన్నాథం పార్థివదేహానికి సోమవారం చంపాపేటలోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. జగన్నాథం సేవలు మరువలేనివని సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఎంపీగా ఎదిగాడని కొనియాడారు.

సమస్యల పరిష్కారానికి కృషి


కార్పొరేటర్‌తో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

ఎల్‌బీనగర్: దశల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం కార్పొరేటర్‌ను కలిసి కాలనీలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ..తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బాలజీ, మహేష్ గుప్తా, పవిత్ర, రఘుపతిరెడ్డి, రాజశేఖర్, మోహన్‌రెడ్డి, నాయుడు, రమేష్ పాల్గొన్నారు.

భోగి భాగ్యం

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచి భోగి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు భోగి మంటలు వేసి వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గొబ్బెమ్మలతో ఇంటి ముందు అందమైన రంగవల్లులతో కాలనీలు రంగులమయంగా మరాయి. –ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


వాసవి కాలనీలలో..






ఆర్‌కేపురం కాలనీలలో వేసిన భోగి మంటలు


భోగిమంటలతో సందడి చేసిన టీపీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు


ఆర్‌కేపురం చిత్రా లేఅవుట్ కాలనీలో భోగి వేడుకులు నిర్వహిస్తున్న కాలనీవాసులు


హయత్‌నగర్ మిధాని కాలనీలో..